# చరిత్రలో ఈ రోజు

# సమయం - సందర్భం




మాదిరాజు గోవర్ధనరావు ఎం.ఎ, బి.ఎల్.,

చరిత్రలో ఈరోజు

# సమయం-సందర్భం

రచన-సేకరణ

**మాదిరాజు గోవర్ధనరావు,** ఎం.ఏ., బి.ఎల్.,

సహాయ రచన

**చిన్నం శ్రీనివాసరావు**



**నవరత్న బుక్ హౌస్**
28-22-20, రహిమాన్ వీధి, అరండల్ పేట, విజయవాడ-520 002,
ఫోన్ : 0866-2432813, వెబ్ సైట్ : www.navaratnabookhouse.com

**చరిత్రలో ఈరోజు**

**సమయం-సందర్భం**

రచన-సేకరణ

**మాదిరాజు గోవర్ధనరావు**

ప్రచురణ హక్కులు

**నవరత్న బుక్‌హౌస్**

**టైప్‌సెట్టింగ్**

**సీశ్రీ గ్రాఫిక్స్, మంగళగిరి**

**వెల: రూ.250**

**ముద్రణ**

**అక్షరమ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

విజయవాడ

# ప్రధాన విషయ సూచిక


| | | |
|---|---|---|
| జనవరి | --- | 06-41 |
| ఫిబ్రవరి | --- | 42-72 |
| మార్చి | --- | 73-109 |
| ఏప్రిల్ | --- | 110-145 |
| మే | --- | 146-181 |
| జూన్ | --- | 182-206 |
| జూలై | --- | 207-239 |
| ఆగస్టు | --- | 240-272 |
| సెప్టెంబర్ | --- | 273-307 |
| అక్టోబర్ | --- | 308-348 |
| నవంబర్ | --- | 349-382 |
| డిసెంబర్ | --- | 383-413 |
| జాతీయగీతం | --- | 414 |
| వందేమాతరం | --- | 415 |
| ప్రతిజ్ఞ | --- | 416 |
| సారే జహాసే అచ్ఛా | --- | 417 |
| మా తెలుగు తల్లి గీతం | --- | 418 |
| తెలంగాణ తల్లి గీతం | --- | 419 |
| జన్మభూమి గీతం | --- | 420 |
| సంప్రదించిన గ్రంథాలు | --- | 421 |
| అక్షర క్రమ సూచిక | --- | 422-432 |

# జనవరి విషయసూచిక (పేజీలు: 06-41)


| తేదీ | విషయము |
|---|---|
| 01 | ఆంగ్ల సంవత్సరాది |
| 01 | సత్యేంద్రనాథ్ బోస్ జయంతి |
| 01 | శాంతిస్వరూప్ భట్నాగర్ వర్ధంతి |
| 01 | హెయిన్ రిచ్ హెర్ట్జ్ వర్ధంతి |
| 02 | ఆదిభట్ల నారాయణదాసు వర్ధంతి |
| 03 | పరిహేళి |
| 03 | ప్రొఫెసర్ సతీష్ ధావన్ వర్ధంతి |
| 03 | విలియం మోర్గాన్ జయంతి |
| 04 | ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం |
| 04 | పి.టి.రెడ్డి జయంతి |
| 04 | ఐజాక్ న్యూటన్ జయంతి |
| 04 | ఆయిల్- గ్యాస్ ఇంధన పొదుపు వారోత్సవాలు |
| 05 | కింగ్ క్యాంప్ గిల్లెట్ జయంతి |
| 06 | కపిల్ దేవ్ జన్మదినం |
| 06 | త్యాగయ్య వర్ధంతి |
| 06 | లూయిస్ బ్రెయిలీ వర్ధంతి |
| 06 | సీనియర్ పి.సి.సర్కార్ వర్ధంతి |
| 07 | ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ వ్యవస్థాపక దినం |
| 07 | నికోలా టెస్లా వర్ధంతి |
| 08 | స్టీఫెన్ హాకిన్స్ జన్మదినం |
| 08 | గెలీలియో వర్ధంతి |
| 08 | రాబర్ట్ బేడెన్ పావెల్ వర్ధంతి |
| 09 | హరగోవింద్ ఖొరానా జయంతి |
| 09 | ప్రవాసీ భారతీయ దినోత్సవం |

| | |
|---|---|
| 10 | జూపిటర్ చంద్రులు |
| 11 | లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి |
| 11 | కైలాస్ సత్యార్థి జన్మదినం |
| 12 | జాతీయ యువజన దినోత్సవం |
| 12 | యల్లాప్రగడ సుబ్బారావు జయంతి |
| 12 | భగవాన్ దాస్ జయంతి |
| 13 | మర్రి చెన్నారెడ్డి జయంతి |
| 14 | ఎడ్మండ్ హేలీ వర్ధంతి |
| 15 | పిన్ కోడ్ వారోత్సవం |
| 15 | భారత సైనిక దినోత్సవం |
| 16 | కోడి రామ్మూర్తి నాయుడు వర్ధంతి |
| 17 | బెంజమిన్ ఫ్రాంక్లిన్ జయంతి |
| 17 | ఎం.జి.రామచంద్రన్ జయంతి |
| 18 | పార్లమెంట్ భవన ప్రారంభం |
| 18 | ఎన్.టి.రామారావు వర్ధంతి |
| 19 | జేమ్స్ వాట్ జయంతి |
| 20 | ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వర్ధంతి |
| 21 | లెనిన్ వర్ధంతి |
| 22 | అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి |
| 22 | కొండపల్లి శేషగిరిరావు జయంతి |
| 22. | అయ్యదేవర కాళేశ్వరరావు జయంతి |
| 22. | స్వామి రామానంద తీర్థ వర్ధంతి |
| 22 | గిడుగు రామమూర్తి వర్ధంతి |
| 23 | నేతాజీ జయంతి |
| 24 | జాతీయ బాలికా దినోత్సవం |
| 24 | జాతీయగీతంగా జనగణమన |
| 24 | భీమసేన్ జోషి వర్ధంతి |

| | |
|---|---|
| 24 | హెూమీ జహంగీర్ భాభా వర్ధంతి |
| 25 | జాతీయ పర్యాటక దినోత్సవం |
| 25 | జాతీయ ఓటర్ల దినోత్సవం |
| 25 | పింగళి వెంకట రామారెడ్డి వర్ధంతి |
| 26 | దేశ ప్రతిజ్ఞ స్వీకరణ |
| 26 | జాతీయ చిహ్నం స్వీకరణ |
| 26 | భారత గణతంత్ర దినోత్సవం |
| 26 | అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం |
| 26 | ఎడ్వర్డ్ జన్నర్ వర్ధంతి |
| 27 | ఆర్.వెంకట్రామన్ వర్ధంతి |
| 27 | అంతర్జాతీయ మారణహెూమ సంస్మరణ దినం |
| 28 | భారత సుప్రీంకోర్టు ప్రారంభం |
| 28 | లాలా లజపతిరాయ్ జయంతి |
| 29 | తొలి భారత వార్తాపత్రిక ప్రారంభం |
| 29 | అంతర్జాతీయ పజిల్స్ దినోత్సవం |
| 30 | అమరవీరుల స్మారక దినం |
| 30 | జాతీయ పరిశుభ్రతా దినోత్సవం |
| 30 | సి.సుబ్రహ్మణ్యం జయంతి |
| 31 | జాతీయ పక్షిగా నెమలి స్వీకరణ |
| | మొదటి వారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు |

## ఆంగ్ల సంవత్సరాది

**జనవరి 01**

ప్రతి దేశానికి, జాతికి ఒక కేలండర్ ఉంటుంది. 'గ్రెగోరియన్ కేలండర్'ను ప్రపంచంలోని ఎన్నో దేశాలు పాటిస్తున్నాయి. దానిలో జనవరి 1వ తేదీతో సంవత్సరం మొదలవుతుంది. ప్రపంచమంతటా ఆ రోజును సంప్రదాయ, అధునాతన పోకడలను కలగలుపు చేసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు.

క్రైస్తవులు చర్చిల్లో డిసెంబర్ 31 రాత్రిపూట నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రార్థనలు చేస్తారు. గత శతాబ్దం నుండి మతపరమైన నమ్మకాలతో సంబంధం లేకుండా డిసెంబర్ 31 రాత్రి 12.00 గం॥లకు నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు విందులు, వినోదాలు భారీ ఎత్తున ఏర్పాటు చేసుకుని పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొంటున్నారు. భారతదేశంలో ఏ ప్రాంతానికి ఆ ప్రాంతపు 'నూతన సంవత్సరం' ప్రారంభం ఉన్నప్పటికీ, ఆంగ్ల సంవత్సరాది ఏడాదికేడాది ప్రాముఖ్యత సంతరించుకుంటోంది. కొన్ని వర్గాల వారు ఆంగ్ల సంప్రదాయాలకు భారతీయులు బానిసలు కాకూడదని కోరుకుంటున్నారు. నూతన సంవత్సర వేడుకల పేరిట మద్యం మత్తులో జోగటం ఏ మాత్రం సరైన పద్ధతి కాదని హితవు పలుకుతున్నారు.

## సత్యేంద్రనాథ్ బోస్ జయంతి

సంగీత సాహిత్యాలతోపాటు హాస్య చతురత కలిగిన సత్యేంద్రనాథ్ బోస్ మౌలికంగా గణిత భౌతిక శాస్త్రవేత్త. 1894 జనవరి 1వ తేదీన కోల్‌కతాలో జన్మించారు. మాక్స్ ప్లాంక్ సూత్రం 'లైట్ క్వాంటమ్ హైపోథీసిస్‌ల'పై బోస్ రాసిన వ్యాసాన్ని 1924లో ఐన్‌స్టీన్ జర్మనీలోకి అనువదించి ప్రఖ్యాత విజ్ఞానశాస్త్ర పత్రిక 'జీట్‌ష్రిఫ్ట్' (ZEITSCHRIFT) జర్నల్‌లో ప్రచురణకు పంపారు. ఇదే 'బోస్-ఐన్‌స్టీన్ స్టాటిస్టిక్స్'. వీటిలో ఒక తెగ మౌలిక కణాలకు 'బోసాన్లు' అని పేరు పెట్టారు. దీనినే 'దైవకణం' అని కూడా వ్యవహరిస్తున్నారు. 1916 నుంచి 1921 వరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో, 1926 నుంచి ఢాకా విశ్వవిద్యాలయంలో (ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఉంది) దాదాపు 20 ఏళ్ళపాటు భౌతికశాస్త్ర విభాగంలో పనిచేశారు. 1959లో జాతీయ ప్రొఫెసర్‌గా దేశంలోనే అత్యున్నత పండిత గౌరవం అందుకున్న బోస్, భారత శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి (సిఎస్ఐఆర్) సలహాదారుగా, జాతీయ విజ్ఞాన శాస్త్రాల సంస్థ (ఎన్ఐఎస్)

అధ్యక్షునిగా పనిచేశారు. 1958లో రాయల్ సొసైటీ ఫెలో, 1954లో పద్మ విభూషణ్ గౌరవ పురస్కారాలు అందుకున్నారు. తర్వాత కాలంలో రాజ్యసభకు ఎంపికైన బోస్ 1974 ఫిబ్రవరి 4న కన్నుమూశారు.

## శాంతిస్వరూప్ భట్నాగర్ వర్ధంతి

చూడుము: ఫిబ్రవరి 21

## హెయిన్ రిచ్ హెర్ట్జ్ వర్ధంతి

చూడుము: ఫిబ్రవరి 21

# జనవరి 02

## ఆదిభట్ల నారాయణదాసు వర్ధంతి

తెలుగునాట హరికథను ప్రజామోదమైన సత్ కాలక్షేపంగా మలచి, హరికథా పితామహునిగా ప్రజల హృదయాలలో నిలిచివున్న ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగస్టు 31న విజయనగరం జిల్లా బలిజిపేట మండలం అజ్జాడ గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు లక్ష్మీనరసమాంబ, వేంకట చయనులు. నారాయణదాసు అసలు పేరు సూర్యనారాయణ. కుటుంబ పేదరికం కారణంగా బాల్యంలో పాఠశాలకు వెళ్ళలేదు. ఐదేళ్ళ బాలునిగానే భాగవతంలోని పద్యాలను గడగడా అప్పజెప్పేవారు. తాతగారి ఆదరణలో విద్యను, సంగీతాన్ని నేర్చుకోగలిగారు. ఎఫ్.ఎ. (ఇన్టర్మీడియట్ కోర్సు) మధ్యలో ఆపేసిన వీరు స్వయంకృషితో ఎక్కువ విషయాలు నేర్చుకున్నారు. తెలుగు, సంస్కృతం, తమిళం, హిందీ, బెంగాలీ, ఉర్దూ, ఆంగ్లం, అరబ్బీ, పారశీక భాషలలో ప్రావీణ్యత సాధించారు. తన భాషా పటిమతో ఎన్నో గ్రంథాలను రచించారు, అనువదించారు. 1932లో 'ఉమర్ ఖయ్యామ్' రుబాయితులను తెలుగు, సంస్కృత భాషలలోకి అనువదించి తన పాండిత్య ప్రతిభను లోకానికి చాటారు. అంతకుముందు 1922లో 'నవరస తరంగిణి' పేరున కవి కాళిదాసు, ఆంగ్ల నాటక రచయిత షేక్స్పియర్ రచనలలోని నవరసాలను తెలుగు అనువాదం చేశారు. యక్షగానాలను, హరికథా ప్రబంధాలను రచించారు. విజయనగర సంస్థానాధీశులైన ఆనంద గజపతి మహారాజు నారాయణదాసును తన ఆస్థాన పండితునిగా నియమించుకున్నారు. 1919లో సంగీత

పాఠశాలకు బాధ్యునిగా చేరి 17 ఏళ్ళపాటు విశేషంగా శ్రమించిన నారాయణదాసు ఆ పాఠశాల నుండి ఎందరో కళాకారులను తెలుగుదేశానికి కానుకగా ఇచ్చి 1936లో పదవీ విరమణ చేశారు. ఋగ్వేదంలోని వందలాది ఋక్కులకు సంగీతాన్ని సమకూర్చి, వాటిని వీణపై వాయించడం విద్యార్థులకు నేర్పినారట. పుట్టుకతో వచ్చిన అభిరుచులు వీరిని హరికథా రంగంలో వీరికి వీరే సాటి అనిపించేలా చేయగా, 'హరికథా పితామహుని'గా బిరుదాంకితులయ్యారు. కవిత్వం, సంగీతం, నాట్యాలను రంగరించి, తన ప్రతిభతో 'హరికథ' అనే కళారూపాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. వీరు తెలుగు, సంస్కృత భాషల్లో సుమారు 20 హరికథలు రచించినట్టు తెలుస్తుంది. ప్రముఖ వయొలిన్ విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడు వీరికి సహ అధ్యాపకులుకాగా, ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వీరి విద్యార్థి. ఆదిభట్ల వారు 1945 జనవరి 2వ తేదీన తనువు చాలించారు.

## జనవరి 03

## పరిహేళి

సూర్యుని చుట్టూ భూమి తిరుగుతుండటం వల్లనే రాత్రింబవళ్లు ఏర్పడుతుంటాయి. దీర్ఘవృత్తాకార కక్ష్యలో భూమి తిరుగుతుం టుంది. అలా తిరిగేటప్పుడు కొన్ని సందర్భాలలో సూర్యునికి దగ్గరగా, మరికొన్ని సందర్భాలలో దూరంగా వెళ్ళడం సంభవిస్తుంది. అలాంటి సందర్భాలలో సూర్యునికి దగ్గరగా భూమి వచ్చే సందర్భాన్ని 'పరిహేళి' అంటారు. ఈ సందర్భంలో భూమి-సూర్యుని మధ్య సుమారు 147 మిలియన్ కిలోమీటర్ల దూరం ఉం టుంది. ఇది ప్రతి సంవత్సరం జనవరి 3వ తేదీన సంభవిస్తుంటుంది. అందువలన ఏడాదిలో ఈ రోజుకు భౌగోళిక శాస్త్రపరమైన ప్రత్యేకత ఉంటుంది.

## విలియం మోర్గాన్ జయంతి

చూడుము : సెప్టెంబర్ 25

## సతీష్ ధావన్ వర్ధంతి

చూడుము : సెప్టెంబర్ 25

## జనవరి 04

# ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

లూయీ బ్రెయిలీ అంధులు చదివేందుకు, రాసేందుకు ఎంతో ఉపయోగ మైన పద్ధతి కనిపెట్టారు. ఫ్రెంచి దేశానికి చెందిన వీరు 1809 జనవరి 4న జన్మించారు. బాల్యంలో ఆటపాటల్లో కంటికి గాయమై ఒక కన్ను మొదట పోగా, దాని ఫలితంగా రెండవ కన్ను పోయి నాలుగవ ఏటనే అంధునిగా మారారు. లూయీ బ్రెయిలీ ప్యారిస్ నగరంలోని అంధుల పాఠశాలలో చదివి, అక్కడే ఉద్యోగం పొందారు. ఆ పాఠశాల నిర్వాహకుడైన వాలెంటైన్ హ్యూ దళసరి కాగితంపైన ఉబ్బె త్తుగా ఉండే అక్షరాలతో అంధులకోసం లైను పద్ధతిలో గ్రంథాలు రూపొందించారు. ఫ్రెంచి సైన్యంలో దళసరి కాగితంపై 12 ఉబ్బెత్తు చుక్కలతో సమాచారం పంపుకునేవారు. 1921లో ఆరు చుక్కల్ని అవసరమైనట్లుగా పేర్చుతూ అక్షరాల్ని, అంకెల్ని రూపొందించారు. ఆ పద్ధతిలో సంగీత చిహ్నాలను కూడా బ్రెయిలీ రూపొందించారు. బ్రెయిలీ మొత్తం ఆరు చుక్కలను వివిధ రకాలుగా వాడి మొత్తం ఇంగ్లీషు అక్షరాలు పలికేలా చేశారు. మనం ఎడమ నుండి కుడికి రాస్తాం. కానీ బ్రెయిలీ లిపిని కుడి నుండి ఎడమకు వ్రాస్తారు. క్షయవ్యాధితో తన 43 ఏళ్ళ వయసులో 1852 జనవరి 6న బ్రెయిలీ మరణించారు. బ్రెయిలీ లిపి ఆయన మరణానంతరమే ప్రాచుర్యంలోకి వచ్చింది. వీరి జన్మదినాన్ని ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా జరుపుతారు.

# పి.టి.రెడ్డి జయంతి

అంతర్జాతీయ ఖ్యాతినొందిన చిత్రకారుడు పాకాల తిరుమల్‌రెడ్డి 1915 జనవరి 4న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామంలో జన్మించారు. బొంబాయి సర్ జె.జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నుంచి చిత్రకళలో డిప్లొమో పొందారు. లలితకళల అకాడమికి విశిష్ట సేవలందించారు. వారు అందుకున్న అవార్డులకు లెక్కలేదు. వారి నివాసగృహాన్ని పెద్ద చిత్రకళా ప్రదర్శన శాలగా తీర్చిదిద్దారు. తెలంగాణ జీవితం, ఘర్షణ, పల్లెటూరి రైతు, చిక్కిన స్త్రీ, ఆందోళ నలు వీరి చిత్రకళలో సజీవంగా కనిపిస్తాయి. దారు, రాతి శిల్పాలు మలచడంలో వీరికి ప్రత్యేక ప్రతిభ ఉంది. ఆరు దశాబ్దాలపాటు చిత్రకళా రంగంలో విశేషంగా కృషి చేసిన తిరుమల్‌రెడ్డి 1996 అక్టోబర్ 21న కన్నుమూశారు.

## ఆయిల్-గ్యాస్ ఇంధన పొదుపు వారోత్సవాలు

పెట్రోలియం ఉత్పత్తులు పెట్రోలు, డీజిల్, వంటగ్యాసుల వాడకం పెరిగిపోతోంది. ప్రకృతి వనరుగా పెట్రోలియం నిధులు పరిమితం. దేశ అవసరాలకు వాటి దిగుమతులు విదేశీ మారకద్రవ్య నిల్వల్ని దెబ్బతీస్తున్నాయి. అందుకే వాటి వాడకంలో సంయమనం అవసరం, పొదుపు తప్పనిసరి. పెట్రోలియం పొదుపు పరిశోధన సంఘం (పి.ఆర్.సి.ఎ) దేశంలోని పెట్రోలియం కంపెనీలతో కలిసి ఏటా జనవరి 4 నుండి 10వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తాయి. 1991లో ప్రారంభమైనాయి ఈ వారోత్సవాలు. 1997 నుండి పక్షోత్సవాలుగా మారాయి. విద్యుత్, ఎరువులు, పరిశ్రమలు, వ్యాపారసంస్థలు, గృహాలు, ట్రాన్స్‌పోర్టు రంగాలలో ఈ పొదుపు ప్రాముఖ్యాన్ని ప్రచారం చేస్తారు.

## ఐజాక్ న్యూటన్ జయంతి

చూడుము: జూలై 5

## జనవరి 05

## కింగ్ క్యాంప్ గిల్లెట్ జయంతి

ఆధునిక నాగరికతలో ఒదిగిపోయిన 'సేఫ్టీ రేజర్' ఆవిష్కర్తగా చరిత్రలో నిలిచివున్న కింగ్ క్యాంప్ గిల్లెట్ అనే వ్యాపారవేత్త 1855 జనవరి 5న జన్మించారు. సేఫ్టీ రేజర్లు అంతకుముందే అందుబాటులో ఉన్నప్పటికీ, పలుచనైన, చౌకైన, వాడి పారవేయదగిన బ్లేడుతో రేజరు తయారు చేసిన ఘనత గిల్లెట్‌కు దక్కింది. వాస్తవానికి వీరు వ్యాపార స్థాయిలో రేజరు, బ్లేళ్ళ తయారీ ఆవిష్కరించారు గిల్లెట్. 1890 నాటికి సీసా మూతల కంపెనీలో వీరు పనిచేస్తుండేవారు. సీసా మూతలను వాడి పారేస్తున్నట్టే రేజరు బ్లేళ్ళను ఎందుకు చేయకూడదనే ఆలోచన వీరికి ఉదయించింది. గిల్లెట్ వాడి పారవేయదగిన బ్లేడును తయారు చేయించారు. ఆ తరువాత  పలుచటి స్టీలు బ్లేడుకు అనువుగా ఉండేలా రేజరుకు మార్పులు చేశారు. తరువాత భారీగా వాటిని ఉత్పత్తి చేసే యాంత్రాలను కూడా రూపొందించారు. 1901 సెప్టెంబర్ 28న అమెరికన్ సేఫ్టీ రేజర్ కంపెనీని గిల్లెట్ ప్రారంభించారు. 1903లో తొలి ఉత్ప త్తులు వచ్చాయి. కింగ్ క్యాంప్ గిల్లెట్ 1932 జూలై 9న లాస్ ఏంజెల్స్ నగరంలో మరణించారు.

## జనవరి 06

# కపిల్ దేవ్ జన్మదినం

క్రికెట్ క్రీడా ప్రపంచంలో 'హర్యానా హరికేన్'గా పిలుచుకునే భారత క్రికెటర్ కపిల్‌దేవ్ 1959 జనవరి 6న జన్మించారు. కపిల్‌దేవ్ తన 19వ ఏట పాకిస్తాన్‌పై ఫైసలాబాద్‌లో తొలిటెస్ట్ మ్యాచ్ ఆడాడు. ప్రపంచ అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న కపిల్ టెస్టుల్లో 400 వికెట్లు 5000 పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా చరిత్ర పుటల్లోకి ఎక్కారు.

వన్డేలలో సెంచరీ కొట్టిన తొలి భారతీయుడు కపిల్ తన కెప్టెన్సీలో వన్డే ప్రపంచకప్ (1983) సాధించి భారత్‌ను విశ్వవిజేతగా నిలిపాడు. క్రికెట్‌నుంచి రిటైరయ్యే నాటికి అత్యధిక టెస్ట్ వికెట్లు (434) వికెట్లు తీసిన కపిల్ ఒకే ఇన్నింగ్స్‌లో 5 వికెట్లను 23సార్లు సాధించాడు. భారత జట్టుకు కోచ్‌గా సేవలందించిన కపిల్‌దేవ్ 2013లో కల్నల్ సి.కె.నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం అందుకున్నారు. అంతకంటే ముందు అర్జున అవార్డు (1979-80), పద్మశ్రీ (1982), విజ్డన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్-1983, పద్మ విభూషణ్ (1991), విజ్డన్ క్రికెటర్ ఆఫ్ ది సెంచరీ (2002) పురస్కారాలు అందుకున్నారు.

# త్యాగయ్య వర్ధంతి

భూలోక నారదుడుగా ఖ్యాతిగాంచిన వాగ్గేయకారుడు త్యాగయ్య తన రచనలతో కర్ణాటక సంగీతాన్ని పరిపుష్టం చేసిన మహానుభావుడు. సర్వసామాన్య జీవితాన్ని గడిపిన త్యాగయ్య తన జీవితకాలంలో 24వేల రచనలు చేశారు. సంగీతాన్ని భగవంతుడి ప్రేమను పొందే మార్గంగా భావించిన త్యాగయ్య 'స్వరార్ణవం', 'నారదీయం' అనే రెండు సంగీత రహస్యార్థ శాస్త్రగ్రంథాలు రచించారు. త్యాగయ్య రచనలను ప్రాపంచికం, తాత్వికం, కీర్తనం, నిత్యానుష్ఠాలుగా వర్గీకరిస్తారు. ఈ కీర్తనలలో ఘనరాగ పంచరత్న కీర్తనలు ముఖ్యమైనవి. తెలుగులో రచించిన ఈ కీర్తనలు తెలుగునాట కన్నా కర్ణాటక సంగీతం ప్రాచుర్యంలోవున్న తమిళనేలపై ప్రసిద్ధిపొందాయి.

ఇప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కంభం మండలంలోని కాకర్ల

గ్రామంలో 1767లో జన్మించిన త్యాగయ్య అసలు పేరు కాకర్ల త్యాగబ్రహ్మం. కర్ణాటక సంగీతానికి మూలస్తంభంగా విరాజిల్లుతున్న వాగ్గేయకారుడు త్యాగరాజు 1847 జనవరి 6న తన ఇహలోకయాత్రను చాలించారు.

## లూయీస్ బ్రెయిలీ వర్ధంతి

చూడుము: జనవరి 4

## సీనియర్ పి.సి.సర్కార్ వర్ధంతి

చూడుము: ఫిబ్రవరి 23

# జనవరి 07

## ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమి వ్యవస్థాపక దినం

భారత జాతీయ శాస్త్రవిజ్ఞాన సంస్థ (ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమి) దేశంలో విజ్ఞానశాస్త్రాలకు సంబంధించి ఉత్కృష్టమైన సంస్థ. శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన విషయాలను ప్రోత్సహించటంలో, గుర్తించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ సంస్థ విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తుంది. శాస్త్రవేత్తలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుంది. యువ శాస్త్రవేత్తలను గుర్తించి సత్కరిస్తుంది. 1935 జనవరి 7న పురుడు పోసుకున్న ఈ సంస్థను తొలినాళ్ళలో 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియా'గా పిలిచేవారు. దీని కేంద్ర కార్యాలయం కోల్‌కతాలోని పార్క్ వీధిలోని ఏసియాటిక్ సొసైటి ఆవరణలో ఏర్పాటైంది. ఒక దశాబ్దకాలం అనంతరం 1945 అక్టోబర్‌లో ఈ సంస్థకు దేశంలోని విజ్ఞాన శాస్త్రాల రంగంలో అత్యున్నత సంస్థగా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. ఆ తరువాత 1946 మే నెలలో ఈ సంస్థ ముఖ్యకార్యాలయాన్ని ఢిల్లీకి మార్చి కార్యకలాపాలను విస్తరించారు. 1968 జనవరిలో ఇన్టర్నేషనల్ సైన్స్ కౌన్సిల్ (ఐ.సి.ఎస్.యు)కు భారత ప్రభుత్వ ప్రతినిధిగా ఈ సంస్థకు గుర్తింపునిచ్చారు. 1970 ఫిబ్రవరిలో సంస్థ పేరును 'ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమి'గా మార్చారు.

## నికోలా టెస్లా వర్ధంతి

చూడుము: జూలై 10

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Samayam+Sandarbham**

* * *